


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 11 ఏప్రిల్ 2025 7 పేజీలు




### మోర్తాడ్ కేజీబీవీ పాఠశాలను

# తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నా యా లేవా అని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసా హారం అందిస్తున్నారా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీడీఓ తిరుమల, తహశీల్దార్ కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.స్వప్న తదితరులు ఉన్నారు.



### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# రైతులు వినియోగించుకోవాలి

## - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియోగించుకోవాలని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. మాచారెడ్డి మండలం లక్ష్మీ రావులపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ సలహా దారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ రైతుల సంక్షే మం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్ర మే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభు త్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా (మిగతా 2లో)



### అమృత్ - 2 పనులను

# త్వరతగతిన పూర్తి చేయాలి

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వల నుండి ఇందూర్ కార్పొరేషన్ కి అమృత్ -2 కింద జరుగుతున్నా అండర్ గ్రౌండ్(మిగతా 2లో)



### హనుమాన్ జయంతి ర్యాలీ ఆర్గనైజర్లతో

# సమన్వయ సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్

**సూర్య ఇందూర్**

నిజామాబాదులో కంటేశ్వర్ నుండి ఆర్ఆర్ చౌరస్తా వరకు జరగనున్న హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా కమిషనర్ ఆఫ్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్లో నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య హనుమాన్ ర్యాలీ నిర్వహకులతో వివిధ సంఘాలతో సమా వేశం నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పాటించవలసిన నియమ నిబంధనలు చేయవలసినవి చేయకూడనివి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవం జరుపుకోవాలని ర్యాలీ ఆధ్యాత్మికంగా నిర్వహించు కోవాలని అదే సమయంలో ఇతరులకు, సామా న్యులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్లను నిషేధించటం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్, ఆర్య సమాజ్, ఏబీవీపీ, హిందువాహిని తదితరులు పాల్గొని తమ సమ స్యలు అభిప్రాయాలు తెలియజేశారు. ఈ సమా వేశంలో ట్రైనీ ఐపీ ఎస్ కిరణ్ పత్తిపాక, అదనపు పోలీస్ కమీషనర్ ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్, ఇంచార్జి అదనపు DCP ( అడ్మిన్ ) మస్తాన్ అలీ, ACP అసిస్టెంట్ కమి షనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ రాజా వెంకట్ రెడ్డి నిజామాబాదులోని ఇన్స్పెక్టర్ లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# కల్లుబట్టిలో పనిచేస్తున్న ఇద్దరి బాలురు మృతి

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో కృత్రిమ కల్లు తాగి పలువురు ఆసుపత్రుల పాలైన విషయం తెలిసిందే. బాన్సువాడ, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో కృత్రిమ రసాయన కల్లు తాగి 100 మంది వరకు ఆస్పత్రుల పాలయ్యారు. కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలో కల్లుబట్టిలో పనిచేస్తున్న ??? కార్మికులు అనుమానాస్పదంగా మృతి చెందారు. ఈ సంఘటన గురువారం ఉదయం (మిగతా 2లో)





# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

## - శుభ్రపర్చిన ధాన్యం తెచ్చి పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు హితవు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఆర్మూర్ మండలం మంథని, జక్రాన్పల్లి మండలం కేశ్ పల్లి గ్రామాలతో పాటు మోర్తాడ్ మండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం తూకంలో ఏమైనా తేడాలు ఉంటున్నాయా అని ప్రశ్నించగా, ఒక్కో బస్తాకు 41.5 కిలోల చొప్పున తూకం జరుపుతున్నారని రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిలువ చేసిన ధాన్యం రాశులను సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. గ్రెయిన్ క్యాలిపర్ ద్వారా నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా సన్న ధాన్యం ఉందా లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపారు. మంథని గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న ధాన్యం అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు.



బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బెడ్డలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా, తేమ 17 శాతానికి మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా పూర్తి స్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమే కాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్ మెషిన్లను సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉంచాలని అన్నారు. అకాల వర్షాలు కురిసేందుకు అవకాశాలు ఉన్నందున రైతుల నుండి వేగవంతంగా ధాన్యం సేకరిస్తూ, వెంటదివెంట నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సన్నాలు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున గత సీజన్ తో పోలిస్తే ఈసారి యాసంగిలో 80 శాతానికి పైగా సన్న రకం ధాన్యం పండించారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లను వేగవంతం చేస్తూ, నిర్దిష్ట గడువుకు ముందే ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల నుండి ఎప్పటికప్పుడు ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. రైతుల నుండి ధాన్యం కొన్న వెంటనే వారికి పూర్తి వివరాలతో కూడిన రసీదును తప్పనిసరిగా అందించాలని, ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను కూడా సంబంధిత రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జ్ డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

### - కేసు నమోదు చేసిన పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బోండ్ల నర్సింలుకీ సవిత తో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది, వారికి ఇద్దరు సంతానం, బోండ్ల నర్సింలు ( 35) గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై ఏ పని చేయకుండా తిరుగుతున్నాడు.బుధ వారం 09.04.2025 న ఉదయం 11.00 గంటలకు నర్సింలు భార్య సవిత తమ గ్రామానికి చెందిన వారి వివాహం ఎల్లారెడ్డిలో ఉండడంతో తన పిల్లలని తీసుకొని వివాహానికి వెళ్ళింది. సవిత తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు ఇంటికి వచ్చి చూడగా నర్సింలు తన ఇంట్లో దూలానికి చీరతో ఆత్మహత్య చేసుకున్నాడు అని ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

## మహిళా అదృశ్యం కేసు నమోదు

**సూర్య రెంజల్ :**

మండలంలోని నీలా గ్రామానికి చెందిన ఓ మహిళ అదృశ్యం అయినట్లు కేసును నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే నీలా గ్రామానికి చెందిన సుల్తానా 22 సంవత్సరాలు సాటాపూర్ గ్రామానికి చెందిన మూడు నెలల క్రితం వివాహం జరిగింది. ఇంట్లో చిన్న గొడవ జరగగా నీలా గ్రామంలోని తల్లి గారి ఇంటికి వెళ్లిందనని, తర్వాత 8 వ తేదీన ఇంట్లో తన స్నేహితురాలి ఇంటికి వెళుతున్నారని చెప్పి వెళ్లిందని, బుధవారం రాత్రి వరకు ఇంటికి మహిళా రాకపోవడంతో ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికీ జైలు శిక్ష

**సూర్య రెంజల్**

మండలంలోని సాటపూర్ గ్రామానికి చెందిన ఇద్దరికీ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాల్లోకి వెళ్ళితే సాతాపూర్ చౌరస్తాలో బుధవారం సాయంత్రం సమయంలో వాహనాల తనిఖీ చేపడుతున్న సమయంలో మద్యం తాగి వాహనాన్ని నడిపిన సాతాపూర్ అఫ్రోజ్ మరియు మహారాష్ట్రకు చెందిన బాలాజీ మరో ఇద్దరిని తనిఖీ చేయడ జరిగిందన్నారు. గురువారం రోజున కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ జడ్జి శ్రీ శేష తల్ప సాయి ఇద్దరికీ రెండు రోజులు జైలు శిక్షను విధించారు. మరో ఇరువురికి 2500 రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడిపినట్లయితే జైలు శిక్ష తప్పదని ఎస్సై హెచ్చరించారు.

## ప్రజల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్

### - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి లోని షబ్బీర్ అలీ నివాసంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి 92 చెక్కులను దాదాపు 42లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లా డుతూ కామారెడ్డి నియోజకవర్గంలోనీ పలు గ్రామాలలోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అందిస్తున్నాం మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్ అందజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ

**సూర్య నిజాంసాగర్**

మహమ్మద్ నగర్ మండలంలోని నడిమి తండా కు చెందిన గంగులోత్ హనుమ గారి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ గురువారం అందజేశారు. గంగులోత్ హనుమ గారు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయనకు బిఆర్ఎస్ పార్టీ తరఫున రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగారెడ్డి, మాజీసర్పంచ్ పోతా గౌడ్, చందర్, మాజీ ఎంపీటీసీ అంకిత శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దేవ్ సింగ్ లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. రైతులకు గన్ని సంచుల కొ రత, ఇతరత్రా సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తుంది అన్నారు.ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## కల్లుబట్టిలో పనిచేస్తున్న ఇద్దరి బాలురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

వెలుగు చూసింది. కామారెడ్డి మండలం క్యాసం పల్లి తాండ కు చెందిన తేజావత్ సాయికుమార్(15), భూక్య సురేష్(14) లు ముత్యంపేట కల్లుబట్టిలో బాల కార్మికులుగా పనిచేస్తున్నారు. మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన బాలురు తిరిగి రాలేదు. గురువారం ఉదయం రాఘవపూర్ గ్రామంలోని చెరువులో సాయికుమార్, సురేష్ ల మృతదేహాలు నీటిపై తేలి ఆడాయి. బాలుర కుటుంబ సభ్యులు తమ పిల్లల మృతి పై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. శవాలను పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## అమృత్ - 2 పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

డ్రైనేజీకి 162 కోట్లు,వాటర్ సప్లై 217 కోట్ల మంజూరు అయినా పనులపై సమీక్షా నిర్వహించడం జరిగిందన్నారు. నగరంలో 150 మాన్ హెూల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేసినట్లు అలాగే వాటర్ సప్లై కొరకు రెండు కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పనులు జరుగుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే గారికి నివేదిక ఇవ్వడం జరిగింది.వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు.వేసవి కాలంలో నగర వాసులు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకోవాలని మంచినీటి ట్యాంక్ లు నాలా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతం చేసి వేసవిలోగ పూర్తి చేసి ప్రజా ఉపయోగంలో తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో EE తిరుపతి, DEనగేష్ రెడ్డి, మేఘ ఇంజినీర్ యువరాజ్, AE వినావాణి, సుకుమార్, సాయి చంద్, శివ కృష్ణ పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నేరస్తునికి 05 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష రెండు వేల జరిమానా విధింపు

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, వెల్లడీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో) లో నేరస్తుడు అయిన షేక్ షాదుల్ తండ్రి కాశీం గల వ్యక్తికి 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.రెండు వేలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ గురువారం తీర్పు చెప్పారు. నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 06 ఏళ్ల మైనర్ బాలిక 2021 జనవరి 16 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై నిజాం సాగర్ మండలం, బూర్గుల్ గ్రామానికి చెందిన షేక్ షాదుల్ బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందో ళనకు గురై రోజువారి మాదిరిగానే వ్యవసాయం పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2021 జనవరి 17న స్థానిక నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా ఇంటి వారిని, గ్రామస్తులను, విచారించి షేక్ షాదుల్ ను నేరస్తునిగా గుర్తించి పోక్సో చట్టం కింద అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి విషయములో సాక్షులను విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడిపై కోర్టు యందు పోక్సో కేసులో అభియోగ పత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు అయిందని 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.రెండు వేలు జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి నిజాంసాగర్ ఎస్సై హైమద్, పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు , కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్సై శివ కుమార్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి, కోర్ట్ కానిస్టేబుల్ కిషన్ లను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అభినందించారు.

# వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను వంచించిన ప్రధాని మోడీ

## - పేదలపై పన్నులు సంపన్నులకు రాయితీలు నరేంద్ర మోడీ నయా వంచన పాలన

## - సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకులు ఏ ప్రకాష్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను ప్రధాని మోడీ వంచించారని, పేదలపై పన్నులు పెంచుతు సంపన్నులకు రాయితీలు ఇస్తు నరేంద్ర మోడీ నయా వంచన పాలనచేస్తున్నాడని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకులు ఏ ప్రకాష్ తీవ్రంగా విమర్శంచారు. గురువారం నాడు కేంద్రం ప్రభుత్వం పెంచిన చమురు ధరలు,వంట గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఎదురుగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకులు ప్రకాష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా సంపన్నులైనా



కార్పొరేట్ల కుమ్ముగాస్తు దేశ ప్రజలు ముఖ్యంగా పేదలపై ధరలు, పన్నులు పెంచి వాళ్ల వెన్ను వీరుస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు-కుడాయి రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారుల కు వత్తాసు పలుకుతూ పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. మతం మత్తులో దేశ ప్రజలను ముంచి తుగ్లక్ ను మించిన మతి లేని పరిపాలన చేస్తున్నాడు అన్నారు. ప్రజల మస్థికాన్ని పక్కదోవపట్టిస్తు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండ "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" ఇట్లా ప్రజలను మరింత భారం వేయడం శోచనీయం అన్నారు. కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది లేదు అన్నారు. కోటీశ్వరులకు మేలు చేసేందుకే చమురు - వంట గ్యాస్ లను పెంచి తమ నైజం చాటుకున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన ధరలను తాగించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో పీ.వో. డబ్ల్యూ జిల్లా నాయకులు అనిత ,హేమలత ,స్వర్ణ, కార్మిక సంఘం నాయకులు నారాయణ, రమేష్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్ జిల్లా నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక అధ్యాపకులను ఉద్యోగ భద్రత కల్పించాలి

## - మేనిఫెస్టో ప్రకారం మాట నిలబెట్టుకోవాలి - జీవో 21 రద్దు చేయాలి

**సూర్య కామారెడ్డి/భిక్కనూర్**

తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో పనిచేస్తున్న తాత్కాలిక అధ్యాపకులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల విశ్వవిద్యాలయాలలో సహాయ ఆచార్యుల నియామకానికై విడుదల చేసిన జీవో 21 ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఆ జీవోలో తాత్కాలిక అధ్యాపకులకు సంబంధించిన సర్వీసులు పరిగణలోకి తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గత కొన్ని సంవత్సరాలుగా అన్ని అర్హతలు కలిగి ఉండి వివిధ విభాగాలలో తాత్కాలిక అధ్యాపకులుగా పనిచేస్తున్నామని, ఇప్పటికీ తమకు ఉద్యోగ భద్రత లేకపోయినా అర్ధాకలి, అరకొర జీతాలతో తాము




పనిచేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో తాత్కాలిక అధ్యాపకులకు 12 నెలల 50 వేల రూపాయలతో కూడిన వేతనం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక తమ ఊసే మర్చిపోయారని వాపోయారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. గతంలో ఈ సమస్యపై ప్రభుత్వానికి సంబంధించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు తమ గోడు వెళ్ళబోసుకుంటూ అనేకమార్లు వినతి పత్రాలను అందజేశామని తెలిపారు. వారు ప్రతిస్పందిస్తూ ప్రభుత్వం దృష్టికు మీ సమస్య తీసుకెళ్లి పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. 12 విశ్వవిద్యాలయం లో గత రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న సుమా రు 1000 మంది తాత్కాలిక అధ్యాపకుల కుటుంబాలను రోడ్డున పడకుండా వెంటనే ప్రభుత్వం చర్య తీసుకుని తమను ఆదుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా ఫైనలియర్ విద్యార్థినీలకు వీడ్కోలు

**సూర్య మాక్లూర్**

మూడేళ్ల డిగ్రీ పూర్తి చేసుకొని కళాశాలను వీడుతున్న ఫైనలియర్ విద్యార్థినీలకు వీడ్కోలు కార్యక్ర మాన్ని స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశా లలో గురువారం ఘనంగా నిర్వహించారు.కోటి ఆశలతో మూడేళ్ల క్రితం కళాశాలలో అడుగుపెట్టిన తాము మధురానుభూతులతో వెళ్తున్నామని కొంతమంది మంచి భవిష్యత్తు నిర్దేశంతో వెళ్తున్నామని మరి కొంతమంది




విద్యార్థినులు తమ అనుభూతులను వ్యక్తం చేసి తోటి విద్యార్థినీ లతో, అధ్యాపకులతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ నాగేంద్రమ్మ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినులు జీవితం లో గొప్ప లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలన్నారు.అలాగే ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వప్న మాట్లాడుతూ డిగ్రీ స్థాయి వరకే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యానికి అనుగుణంగా కష్టపడాలని సూచించారు.గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధమై ఉద్యోగాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు,వైస్ ప్రిన్సిపాల్ సరిత,అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మాగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేంగారం భీమయ్య కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ లు గురువారం పరామర్శించారు. భీమయ్య గత కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో విషయం తెలుసుకొని ఆయన కుటుం బాన్ని వారు పరామర్శించారు.భీమయ్య మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. భీమయ్య కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. భీమయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేశారన్నారు. కాంగ్రె స్ పార్టీ ఓ మంచి నాయకున్ని కోల్పోయిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్, ప్రజాపండరి, బాల్ సాయిలు, మేంగారం శ్రీనివాస్, గంగా రాం, బాల్ రాజ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైడ్ ఎఫెక్ట్ లేకుండా హోమియో పతి చికిత్స

**సూర్య - మోపాల్**

అన్ని రుగ్మతలలు హోమియో పతిలో మందులుంటాయని ఆయూష్ జిల్లా ఇంచార్జ్ జె. గంగదాస్ పేర్కొన్నారు. సైడ్ ఎఫెక్ట్ లేకండా చికిత్స హోమి యోపతి లోనే సాధ్యమని తెలిపారు. ప్రపంచ



హోమియోపతి దినోత్సవం సందర్భంగా జిల్లా జనరల్ ఆస్పత్రి లోని 4వ అంతస్తులో హోమియో పితామహుడు శామ్యూల్ చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం గంగదాస్ మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగాలకు సైతం సులభమైన చికిత్స విధానాలు హోమియోపతిలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం వందన, వైద్యులు తిరుపతి, ఫార్మసిస్తులు న్యావనంది పురుషోత్తం, ఉమప్రసాద్, నీరజ, బిక్షపతి, రమేష్, జిల్లా ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### - పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్

**సూర్య నిజాంసాగర్**




భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండ లం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ లు అన్నారు. గురువారం మండలంలోని మాగి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభి యాన్ లో భాగంగా గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేశారు. ఈ యాత్రలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. గ్రామం లోని ప్రధాన వీధుల గుండా జై భీమ్ జై సంవిధాన్ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్, బాల్ సాయిలు, ప్రజా పండరి, మేంగారం శ్రీనివాస్, జగన్, గంగారం, జగన్, శేఖర్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య లింగంపేట్**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందెందుకే ప్రభుత్వం మహిళలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అప్పగించిందని ఏపియం చామంతుల శ్రీనివాస్ అన్నారు. ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో మహిళా



సంఘాలకు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను మహిళలు, గ్రామస్తులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.రైతులు వరి ధాన్యాన్ని ఎండబెట్టి తేమశాతం లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మనిగిరి నాగరాజు,కళాలి అజయ్ గౌడ్,తలారి సాయిబాబా, కీసరి అజయ్,దివిటి రమేష్,చాకలి రమేష్,గ్రామ వివో అధ్యక్షురాలు భీమవ్వ, రైతులు చిలమంతుల సత్యనారాయణ,సంజీవరెడ్డి, లస్మయ్య,బాసు మొగులయ్య,రాములు,వివో మెంబర్ మర్రి రాణి,మహిళలు బాసు పోషవ్వ, బసని లక్ష్మి,సీసీలు మన్సూర్,గంగరాజు,శ్రావణ్ కుమార్,తదితరులున్నారు.

## జొన్న పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### - మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో 70 వేల ఎకరాలలో జొన్న పంట వేయడం జరిగిందని దీనికి కాను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులకు కనీసం మద్దతు ధర కింటాలుకు రూపాయలు 33 71 లభించడం కోసం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని మార్క్ఫెడ్ మేనేజర్స్ మహేష్ కుమార్ తెలిపారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి మద్దూర్ జుక్కల్ బిచ్కుంద అరేగొండ కారేగన్ గాంధారి పిట్లం పుల్కల్ తిమ్మ నగర్ గుంకుల్ పెద్ద కొడబ్బల్ బొర్లం ఎల్లారెడ్డి పద్మాజీవాడి రైతులు గమనించి తమ జొన్న పంటను 14% తేమతో తేమ ఉండేటట్లు ఎండబెట్టి సకాలంలో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు.

# గిర్మయ్య అంబలికి 25 ఏళ్లు

## - రోజుకు మూడు వేలకు పైగా ఖర్చు - సామాజిక సేవా కార్యక్రమాల్లో నాగుల వెంకన్న గుప్తా

**సూర్య - బాన్సువాడ**




వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడంతోపాటు, ఆరోగ్యానికి మేలుచేకూర్చే అంబలి కేంద్రం 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. బాన్సువాడ పట్టణం తాడ్కోల్ చౌరస్తాలోని తిరుమల రైస్ రైస్ ఇండస్ట్రీస్ యజమాని నాగులగామ వెంకన్న గుప్తా తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం రైస్ మిల్ కాంప్లెక్స్ ఆవరణలో అంబలి కేంద్రం, చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. బాన్సువాడ పట్టణానికి దూర ప్రాంతాల నుంచి వచ్చి పోయే వారితోపాటు ,చిరు వ్యాపారులు మండుటెండలో పడే అవస్థలు చూసి స్వర్గీయ నాగుల గ్రామ గిర్మయ్య గుప్తా 2001లో అంబలి, చలివేంద్రాల కు శ్రీకారం చుట్టారు. 13 సంవత్సరాల క్రితం గిరమయ్య గుప్తా స్వర్గస్తులయ్యారు. ఆయన మరణాంతరం ఆయన జ్ఞాపకార్థం అంబలి కేంద్రాన్ని ఆయన కుమారుడు వెంకన్న గుప్తా ప్రతి సంవత్సరం కొనసాగిస్తూనే ఉన్నారు. రోజుకి 3000కు పైగా ఖర్చు చేస్తూ మూడు నెలల పాటు అంబలి అందిస్తారు. అంబలి కేంద్రంలో నిత్యం వెయ్యి మందికి పైగా అంబలి సేవిస్తారు. ఆరోగ్యానికిమేలుచేకూర్చేఅంబలి సేవించడానికిబాటసారులతోపాటు చిరు వ్యాపారులు ఎక్కువ వస్తారు. వేసవి వచ్చిందంటే బాన్సువాడతో పాటుచుట్టుపక్కల ప్రాంతాలవారికి తిరుమల రైస్ మిల్ వారి అంబలి కేంద్రం గుర్తుకు రావాల్సిందే. సామాజిక సేవా కార్యక్రమాల్లో.... వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా, నాగుల వెంకన్న గుప్తా సామాజిక సేవ కార్యక్రమంలో ముందంజలో ఉంటూ మనసున్న నేస్తముగా పేరుగాంచారు. ప్రతి సంవత్సరం లక్షల రూపాయలు సామాజిక సేవా కార్యక్రమాలకు హెచ్చిస్తున్నారు. ఆధ్యాత్మిక భావాలు గల వెంకన్న ఆలయాల అభివృద్ధికి భారీగా విరాళాలు అందజేస్తూ ఉంటారు. బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువు కట్టపై నిర్మించిన సాయిబాబా మందిరం అభివృద్ధిలో వెంకన్నది ప్రధాన పాత్ర. ఆలయ కమిటీ చైర్మన్గా పది సంవత్సరాలు సేవలందించారు. విద్యా బోధనకు చేయూత నందిస్తున్నారు. నిరుపేదలకు తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తూ మనసున్న నేస్తంగా పేరుగాంచారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండల పరిధిలోగల వన్నేల్ బి, బోదేపల్లి ,జలాల్పూర్ గ్రామాలలో మహిళా సంఘాలచే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీధర్ అదేవిధంగా మండల్ పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీఓ గంగాధర్, సూపెరడెంట్ ఆయా గ్రామాల వీడిసి కార్యకర్తలు రైతులు మహిళా సంఘ సభ్యులు యస్ సి ఆర్ పి సిబ్బంది పాల్గొన్నారు

## టీఎన్జీవో టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కామారెడ్డి లో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ చేతుల మీదుగా టీఎన్జీవో ( తెలంగాణ నాన్- గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్) 2025 సంవత్సర నూతన టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.సిబ్బంది అందరూ కలిసికట్టుగా కళాశాల ఉన్నతికి కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఏ.ఉమారాణి,జీ.వసంత ఎస్. నవీన్ కుమార్,ఎం.దేవేందర్, గోవర్ధన్,హరీష్,మారుతి, శివప్రసాద్, లత తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ క్యాంపు సందర్శించిన విద్యాధికారి రాజులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణ లో గురువారం భవిత సెంటర్లో ఫిజియోతెరపి క్యాంపు నిర్వహిం చారు. ఈ భవిత సెంటర్ లో నిర్వహించే క్యాంపును మండల విద్యాధికారి ఎల్ రాజులు సందర్శించి ఫిజియోథెరపీ సేవల గురించి తెలుసుకొని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ సమగ్ర శిక్ష కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. 10 మంది శారీరక దివ్యాంగులకు ఫిజియోథెరపీ చేయడం జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో డాక్టర్ అరుణ్ గారు ( ఐఈ అర్ పి ) వెంకటేశం, సి జి వి శ్రీమతి పద్మ తో పాటు దివ్యంగా పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాలినడకన కొండగట్టుకు అంజన్న స్వాములు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామ వాస్తవ్యులు 41 రోజు హనుమాన్ దీక్షను స్వీకరించి ఈనెల 14వ తేదీన దీక్ష విరమణ చేస్తున్న దృష్ట్యా మొక్కు తీర్చుకోవడానికై కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి కాలినడకన వెళ్లారు. 41 రోజు ఈనెల 14 వ తేదీన పూర్తవుతున్న దృష్ట్యా ములు ప్రత్యేక పూజలు నిర్వహించి మాల విరమణ చేయడం జరుగుతుంది. పాదయాత్ర వెళుతున్న స్వాములకు మహిళలు మంగళ హారతులతో సాగనంపారు. నాలుగు రోజులపాటు ఇటి పాద యాత్ర కొనసాగుతుందని తెలిపారు. పాదయాత్రలో టక్కరి గంగాధర్, కొల్లె గోపాల్, పోతుల శ్రీనివాస్, సుంకర సతీష్, భరత్ కుమార్, కోనేపల్లి చిన్నారెడ్డి, గణేష్,దినేష్, సాయికిరణ్ ,కొత్త కిషన్ ,కొల్లే రఘురాం తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య -బాన్సువాడ**




డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్బిఐ బాన్సువాడ శాఖ మేనేజర్ సునీల్ సూచించారు. బాన్సువాడ పట్టణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ వద్ద ప్రచార రథం ద్వారా సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆన్లైన్ లావాదేవీలు జరిపేటప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే లింక్లు, మెసేజ్లను ఓపెన్ చేయొద్దన్నారు. ఓటీపీలు, పాస్వర్డ్లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని వివరించారు. బ్యాంకు అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటీపీ వంటి సమాచారం అడగరని, అలాంటి కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఈనెల 17 నుంచి బేతల స్వామి జాతర

**సూర్య - బాన్సువాడ.**



ఈనెల 17 నుంచి బేతల స్వామి జాతర ప్రారంభమవుతుందని, మూడు రోజుల పాటు కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీహరి రాజు అధ్యక్షతన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సమావేశం నిర్వహించారు. గురువారం 17న ఎడ్లబండ్ల జాతర ఉంటుందని, 18న కుస్తీ పోటీలు ఉంటాయన్నారు. కుస్తీ పోటీల్లో చుట్టూ పక్కల రాష్ట్రాల నుంచి మల్లయోధులు పాల్గొంటారని, చివరి కుస్తీ రూ. 11వేలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎర్వల కృష్ణారెడ్డి, జంగం గంగాధర్, మాసాని శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి పోతు రెడ్డి , మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి కోతల సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**సూర్య- బిక్కనూర్**




వరి కోతల హార్వెస్టర్ డ్రైవర్లు, యజమానులు వరి ధాన్యపు కోతల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ డి ఏ అపర్ణ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో హార్వెస్టర్ డ్రైవర్లు, యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. వరి కోత సమయంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో శోభ, బీబీపేట ఏవో నరేంద్ర, దోమకొండ ఏవో మణిదీపిక, ఏఈవోలు వినోద్, లిఖిత్, మౌనిక, లత, హార్వెస్టర్ డ్రైవర్స్ మరియు యజమానులు, రైతులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాల పై అవగాహన

**సూర్య రెంజల్**



ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై చంద్రమోహన్ సూచించారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆటో డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్,వాహన పత్రాలు మరియు వాహన ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా కలిగివుండాలి. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, మోతాదుకు మించి ప్యాసింజర్లను తీసుకొని వెళ్లరాదని, ఎవరైనా ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే మోటార్ వెహికల్ చట్ట ప్రకారం చర్యలను తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

## రెండు స్మశాన వాటికల ఏర్పాటుకు షబ్బీర్ అలీ కి వినతి


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున ఈ రోజు (2)స్మశాన వాటికల అభివృద్ధి కొరకు మరియు వాటర్ వర్క్స వద్ద స్థలం ఇప్పించమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దీనికి వారు సానుకూలంగా స్పందించి RDO గారికి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని ఏర్పాటుకు జిల్లా అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.తరువాత అందరం కలిసి RDO గారిని కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గల్లీసంఘ PST లు,వైశ్య పెద్దలు,కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

**సూర్య బాల్కొండ**


VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.3414/CMRF-LOC/2025, Dated:04-04-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals- Reg.

Ref:- 1. Letter from the SRI PRABHAKAR PONNAM , Hon'ble MINISTER FOR TRANSPORT, BC WELFARE, dt.:02-04-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Satlapalli Rajanna, S/O Satlapalli Gangaram, 5-96/1, Srirampur, Balkonda, Nizamabad, NIZAMABAD to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.1,25,000 (Rupees One Lakh Twenty Five Thousand Only) to undergo Exploration, Procedure.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursment of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI PRABHAKAR PONNAM ,
Hon'ble MINISTER FOR TRANSPORT, BC WELFARE
Copy to:
Satlapalli Rajanna,
S/O Satlapalli Gangaram,
5-96/1, Srirampur, Balkonda, Nizamabad, NIZAMABAD

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

బాల్కొండ మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సట్లపల్లి రాజన్న అనారోగ్యంతో బాధపడుతూ హైదారాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా వైద్య సహాయం కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,25,000 ఎల్ఓసి ని అందించడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**సూర్య - బాన్సువాడ**



జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం పెద్దఏక్లారా గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఔటి గంగామణి కుటుంబానికి 54,500, వర్శెట్టి బాలాజీ కుటుంబానికి 18 వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు వెంకట పటేల్, హనుమాన్ మందిర్ అధ్యక్షులు సోమవార్ హనుమంతరావు, నాయకులు హనుమంతరావు దేశాయ్, సోమవార్ మహేష్, అభిషేక్, కుశాల్ రావు, లాలు , కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

# శుభ్రపర్చిన ధాన్యం తెచ్చి పూర్తి మద్దతు ధర పొందాలని





**ఆర్మూర్**

ఆర్మూర్ మండలం మంథని, జక్రాన్పల్లి మండలం కేశ్ పల్లి గ్రామాలతో పాటు మోర్తాడ్ మండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం తూకంలో ఏమైనా తేడాలు ఉంటున్నాయా అని ప్రశ్నించగా, ఒక్కో బస్తాకు 41.5 కిలోల చొప్పున తూకం జరుపుతున్నారని రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిలువ చేసిన ధాన్యం రాశులను సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. గ్రెయిన్ క్యాలిపర్ ద్వారా నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా సన్న ధాన్యం ఉందా లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపారు. మంథని గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న ధాన్యం అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బెడ్డలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా, తేమ 17 శాతానికి మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా పూర్తిస్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమే కాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్ మెషిన్లను సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉంచాలని అన్నారు. అకాల వర్షాలు కురిసేందుకు అవకాశాలు ఉన్నందున రైతుల నుండి వేగవంతంగా ధాన్యం సేకరిస్తూ, వెంటదివెంట నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సన్నాలు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున గత సీజన్ తో పోలిస్తే ఈసారి యాసంగిలో 80 శాతానికి పైగా సన్న రకం ధాన్యం పండించారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లను వేగవంతం చేస్తూ, నిర్దిష్ట గడువుకు ముందే ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల నుండి ఎప్పటికప్పుడు ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. రైతుల నుండి ధాన్యం కొన్న వెంటనే వారికి పూర్తి వివరాలతో కూడిన రసీదును తప్పనిసరిగా అందించాలని, ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను కూడా సంబంధిత రిజిస్టర్లలో స్పష్టం గా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జ్ డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# దళారుల మాటలు నమ్మొద్దు

**- ఆర్.డి.ఓ. మన్నె ప్రభాకర్.**

**- మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డి**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల పరిధిలోని తిమ్మారెడ్డి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎల్లారెడ్డి ఆర్ డి ఓ మన్నె ప్రభా కర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డి లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం విక్రయించి వారి చేతిలో మోసపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత,డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సాయిలు, పిఏసిఎస్ డైరెక్టర్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ లు కృష్ణారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు నరసింహారెడ్డి, సాయిరెడ్డి, గంగారెడ్డి,సాయ గౌడ్, ప్రభాకర్,నారాయణ,గంగారం, ఏ ఈ ఓ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**-అదనపు కలెక్టర్ చందర్ నాయక్**

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో వేగం పెంచాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని ఎల్లా రం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసి మార్కౌట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితి గతిన పూర్తి చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం లక్ష రూపాయలు అందజేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు ఆర్థికంగా వెనుకబడిన వారికి ఐకెపి మహిళా సంఘాల నుండి లక్ష రూపాయల లోన్ సౌకర్యం కల్పించబడుతుందన్నా రు.వాటితో మిగతావారు ఇండ్లను ప్రారంభించు కోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్లాను ప్రకారంగానే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవాలని అంతకంటే ఎక్కువ నిర్మాణం చేయవద్దన్నారు.అనంతరం అతనిని ఎంపీడీ వో,ఎంపిఒ లు శాలువ కప్పి సన్మానించారు.వీరి వెంట ఎంపీడీవో నరేష్, ఎంపిఒ మలహరి,గ్రామ ప్రత్యేక అధికారి రజనీకాంత్,గ్రిడ్ విష్ణు, పంచా యతీ కార్యదర్శి యూసుబ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉన్నారు.

## జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 183 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్**

**సూర్య , నాగిరెడ్డిపేట్**



జిల్లాలో ఐకెపి గ్రామ సంఘాల మహిళల ఆధ్వర్యంలో 183 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ తెలిపారు. ఆయన గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలో గ్రామ సంఘాల మహిళలకు కేటాయించిన పోచారం, మాల్తుమ్మెద, వదల్ప ర్తి, బంజారా ,ధర్మారెడ్డి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ... జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో ప్రస్తుతం జిల్లాలో గ్రామ సంఘాల మహిళల ఆధ్వర్యంలో 163 గ్రామాలలో 183 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో 50 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు, వారం రోజుల్లో అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.జిల్లాలో మహిళల ఆధ్వర్యంలో 183 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 10 లక్షల 64 వేల 600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే లక్ష్యం ఉందన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు మరింత బలోపేతం కానున్నాయని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందనున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు, రైతులకు త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రైస్ మిల్ కు చేరాక 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఏపీఓ జగదీష్ కుమార్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాం రెడ్డి, తాండూర్ సొసైటీ అధ్యక్షులు గంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, నాయకులు రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ్ గౌడ్, నగేష్, ఏపీవో సాయిలు, ఐకేపీ సీసీలు, గ్రామ సంఘాల మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గావంచలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం విజయవంతం చేయండి

**- బిజెపి కార్యకర్తలకు పిలుపు**

**- బిజెపి నాయకులు ప్రభారి గడ్డం శ్రీనివాస్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గావ్ చలో – బస్తీ చలో అభియాన్ జిల్లా ప్రభారి గడ్డం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరు కావటం జరిగింది.ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 11, 12, 13 తేదీలలో గావ్ చలో – బస్తీ చలో అభియాన్ లో భాగంగా అన్ని గ్రామాలలో, పట్టణంలోని అన్ని వార్డుల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ సిద్ధాంతాలను, సాధించిన విజయాలను, భవిష్యత్తు లక్ష్యాలను పార్టీ కార్యకర్తలకు వివరించి, తెలంగాణలో రాబోయే రోజుల్లో అధికారం దిశగా పోవడానికి కార్యకర్తల పని గురించి వివరిం చాలని అన్నారు. అదే విధంగా ఏప్రిల్ 14 న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ BR అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలో సామాజిక సమరసత దివాస్ నిర్వహించి వారి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ

## జయంతి ఉత్సవం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఈనెల 14న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆసిస్ సంఘం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాట్లను కామారెడ్డి పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు భారీ ఎత్తున ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భారతరత్న డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు జిల్లాలో గల ఎస్సీ బహుజన మరియు వివిధ సంఘాల నాయకులు సభ్యులు జిల్లా ప్రజలు సకాలంలో హాజరై జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పత్రిక ప్రకటన ద్వారా కోరారు.

## కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన ఐకెపి

**సూర్య- నవీపేట్**



రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, ఐకెపి మహిళల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళా సంఘాలను మరింత బలోపేతం అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మండల సమైక్య అధ్యక్షురాలు ఉషారాణి అన్నారు. మండల కేంద్రంలో గల రైతు వేదిక వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలు ఇస్తుందని రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను పొందాలని అన్నారు. మహిళా సంఘ కొనుగోలు కేంద్రాలకు రైతులు సహకరించి కొనుగోలు వేగవంతం అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, ఏపిఎం భూమేష్ గౌడ్ తో పాటు రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గమ్యపు బాటను చూపిన డిగ్రీ కళాశాల

**సూర్య మోర్తాడ్**

చుట్టూ ప్రకృతి సోయగాలు, అహల్లాదకరమైన వాతావరణం, పచ్చని చెట్లు మధ్యలో సువిశాల భవనం విశ్వవిద్యాలయ ఆవరణనాన్ని తలపింపచేలా వాతావరణం అదే మోర్తాడ్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందివ్వడంలో మోర్తాడ్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరు సంపాదించుకుంటోంది. పదహారు సంవత్సరాల నుండి ఎందరో విద్యార్థులకు గమ్యపు బాటను చూపించిన ఈ కళాశాల మరెన్నో ఉన్నత అవకాశాలను విద్యార్థి లోకానికి అందించే దిశలో ముందుకు దూసుకువెళుతోంది. నిష్ణాతులైన అధ్యాపకులతో ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా డిగ్రీ విద్యార్థులకు కేవలం బోధనా అంశాలే కాకుండా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంని కూడా అందించే ప్రణాళికలను కళాశాలలో అందుబాటులో ఉంచారు. 2009లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన మోర్తాడ్ డిగ్రీ కళాశాల ప్రస్తుతం విశాలమైన ప్రాంగణంతో అత్యాధునికమైన సదుపాయాలతో సొంత భవనాన్ని సమకూర్చుకుంది. నాక్ 'బి' గ్రేడ్ ను సొంతం చేసుకున్న మోర్తాడ్ డిగ్రీ కళాశాల రానున్న విద్యా సంవత్సరంలో మరింత మెరుగు దల సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తుంది. గతంలో మోర్తాడ్ తో పాటు చుట్టుపక్కల మండలాల్లో కేవలం జూనియర్ కళాశాల మాత్రమే అందుబాటులో ఉండేది. దీంతో విద్యార్థులు తప్పనిసరి పరిస్థితుల్లో ఆర్మూర్ లేదా నిజామాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు వెళ్లేవారు. ప్రస్తుతం కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ తో పాటు అదనపు కోర్సుల ను అందుబాటులో ఉంచిన ప్రభుత్వం, ఒక్కో విభాగంలో 60 సీట్లను అందుబాటులో ఉంచింది. దోస్త్ ప్రక్రియ ద్వారా విద్యార్థులను చేర్చుకుంటున్న డిగ్రీ కళాశాల, ఇప్పటి నుండి గ్రామ గ్రామాన ప్రచార




పర్వాన్ని నిర్వహిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులలో అవగాహన పెంచుతుంది. అధ్యాపకులు బృందాలుగా విడిపోయి గ్రామాల్లో పర్యటిస్తూ, ఇంటర్ పూర్తి చేసుకొని ఉన్న విద్యార్థుల ఇంటి వద్దకు నేరుగా వెళ్లి డిగ్రీ చదవడానికి మోర్తాడ్ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలని ప్రచారం చేపడుతుంది. ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డ, ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థుల వివరాలను ప్రచారస్త్రాలుగా వాడుతోంది.

**- త్వరలో కళాశాలలో ఎన్ సి సి**

ఇప్పటికే కళాశాల ప్రారంభం నుండి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహిస్తూ, విశేష ఆదరణ పొందిన మోర్తాడ్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యా సంవత్సరంలో ఎన్ సి సి ని కూడా విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా సన్నాహాలు చేస్తుంది. ఎన్ సి సి కి సంబంధించి ఇప్పటికే పూర్తిస్థాయి తనిఖీలు పూర్తయ్యాయని త్వరలోనే మార్గదర్శకాలను విడుదల చేస్తారని, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న తెలిపారు. ఇదే జరిగితే ఉన్నత శ్రేణి ఉద్యోగాలకు మరిన్ని అవకాశాలు మెరుగవుతాయి.

**- త్వరలో 'అటానమస్'**

ఇదిలా ఉండగా మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరో అరుదైన గౌరవం పొందడానికి సిద్ధం అవుతున్నది. దాదాపు 16 సంవత్సరాల నుండి ఉన్నత శ్రేణి విద్యను అందిస్తున్న ఈ కళాశాల



స్వయం ప్రతిపత్తి 'అటానమస్ ' పొందెందుకు సిద్ధం అవుతున్నట్లు కళాశాల వర్గాల సమాచారం. 2026 లో కళాశాల కు 'అటానమస్ ' వస్తుందని ఆ మేరకు అన్ని విధా లుగా ఉన్నత విద్యా మండలికి ప్రతిపాదనలు పంపారు. ఇదే జరిగితే ఈ కళాశాల లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు చాలా మేలు జరుగుతుందని విద్యావేత్తలు చెబుతున్నారు.

**- డిగ్రీ కళాశాల లో చేరండి**

అన్ని రకాల వసతులను అందిస్తున్నామని, డిగ్రీ చదవాలనుకునే విద్యార్థిని, విద్యార్థులు మోర్తాడ్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దన్న కోరారు. బుధవారం రోజున కళాశాలలో ప్రవేశాలకు సంబంధించి నిర్వహిస్తున్న దోస్తు పథకంలో భాగంగా వాల్ పోస్టర్లను కరపత్రా లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా కళాశాలలో మెరుగైన వసతులు, ఉన్నత విద్యా ప్రమాణాలు నెలకొల్పడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని అన్నారు .తమ అధ్యాపక బృందాలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ మోర్తాడ్ డిగ్రీ కళాశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని, దోస్త్ ప్రక్రియలో విద్యార్థులు కళాశాలను ఎంపిక చేసుకోవాలన్నారు. కాబట్టి మోర్తాడ్ డిగ్రీ కళాశాలను ఎంచుకోవాలని ఆయన కోరారు. కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా వృత్యంతర శిక్షణను కూడా అందిస్తున్నామని, మోర్తాడ్, ఏర్గట్ల ,కమ్మర్పల్లి, వేల్పూర్ తదితర మండలాలకు చెందిన విద్యార్థులతో పాటు ఎక్కడి వారైనా మోర్తాడ్ డిగ్రీ కళాశాలను దోస్తులో భాగంగా ఎంపిక చేసుకోవాలని పెద్దన్న కోరారు.


# ఆలయ అభివృద్ధికి పాటుపడాలి నూతనంగా ఎన్నికైన కమిటీ

**- చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలంలో గోల చుక్కాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి గురువారం రోజున మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హాజరై కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వేసవికాలంలో భక్తులకు దాహార్తి తీర్చడానికి బోర్ మోటర్ ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. మాచారెడ్డి మండలం చుక్కా పూర్ లక్ష్మీ నరసింహ దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులు పాలకవర్గ సభ్యులతో షబ్బీర్ గారి సమక్షంలో





ప్రమాణ స్వీకారం చేయించారు.
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా శనిగరం కమలాకర్ రెడ్డి.కమిటీ సభ్యులుగా బండారి యాదగిరి రెడ్డి. గట్టగోని రామ గౌడ్. కొత్త కాపు రాజారెడ్డి. పాత లక్ష్మీరాజ్యం. ఎర్రబోయిన దేవయ్య. కందాడి బాల్ రెడ్డి. కర్రోల్లశంకర్ గౌడ్. ఐలేని వెంకట రాజేశ్వర్ రావు.నల్ల అంజయ్య. చింత రాకేష్ కుమార్ చింతల నర్సింలు ప్రమాణ స్వీకారం చేశారు
ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్లక్ష్మీ నరసింహస్వామి ఆలయం చాలా మహిమలు గలదని అన్నారు.
ఒక ముస్లిం ఆయన నాతో ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన స్వామివారు ఈరోజు ఎండలు మండి పోతున్న సమయంలో భక్తులందరికీ వరుణుడు వర్షంతో స్వాగతం పలికాడుఆలయానికి రోడ్డు మరియు కరెంటు ఏర్పాటు చేసే భాగ్యం నాకు కల్పించారు. స్వామి వారు కమలాకర్ రెడ్డి చైర్మన్ గా గుడి అభివృద్ధి చాలా చేశారు అందుకే ఆయనను తిరిగి చైర్మన్ గా నియమించడం జరిగింది. చుక్కాపూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ప్రతి ఆదివారం జనాలతో కిక్కిరిసిపోతుంది కోరికలు కోరుకున్న వారికి కొంగు బంగారం అవుతుంది ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి. ఇంద్రకరణ్ రెడ్డి. గూడెం శ్రీనివాస్ రెడ్డి. నౌ సి నాయక్. అనంత రెడ్డి. రమేష్ గౌడ్. సుతారి రమేష్. నా రెడ్డి మోహన్ రెడ్డి. పండ్ల రాజు ఐరేని సందీప్. గుడుగుల శ్రీనివాస్. సుధాకర్ రెడ్డి. చందు. పుట్నాల శ్రీనివాస్. పంపరి లక్ష్మణ్. నిమ్మ మోహన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

# సంకల్ప సిద్ధితో ముందుకెళ్తే జయమనదే

**- శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి మహా స్వామి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



ఏదైనా సంకల్ప సిద్దితో ముందుకు వెళితే జయం లభిస్తుందని శ్రీశ్రీశ్రీ తోగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి మహాస్వామి అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తూర్పు హౌసింగ్ బోర్డ్ శ్రీ శారదా దేవి మహాపీఠంలో భూదాన సంకల్ప విశేష పూజ మహా యజ్ఞ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు గంగవరం నారాయణ శర్మ ఆశీస్సులతో గంగవరం ఆంజనేయ శర్మ సంకల్ప బలంతో తన శిష్య బృందంతో కలిసి ఆలయ కమిటీ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కామారెడ్డి జిల్లాలోని వారే కాకుండా నిజామాబాద్ హైదరాబాద్ సిద్దిపేట సిరిసిల్ల కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శారద మహాదేవి శక్తి పీఠం సమీపంలో భూ దాన సంకల్ప కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాదిమంది భక్తులు మహిళా భక్తులు సామూహికంగా పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. వేద పండితులు గంగవరం ఆంజనేయ శర్మ శిష్య బృందం అర్చకులు సతీష్ పాండే, అజయ్ పాండే, మంత్రోచ్ఛారణల మధ్య వేద పండితులు గంగవరం ఆంజనేయ శర్మ తో పాటు భక్త బృందం ఆలయ కమిటీ అధ్యక్షులు కారంగుల మైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి ప్రతినిధి బృందం పెంటయ్య, సాయి రెడ్డి, రాజ్ గంభీర్ రావు, తదితరులు పాల్గొని సేవ లు అందించారు.

# అకాల వర్షాలతో రైతుల ఆందోళన

**సూర్య- నవీపేట్:**



మండలంలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. మండే ఎండల నుండి కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, రైతులు మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 26 వేల ఎకరాలలో వరి సాగైంది. ఇప్పటికే కోతలు ప్రారంభమై వరి ధాన్యాన్ని రైతులు కల్లాలలో ఆరబోసి ఉండగా గురువారం కురిసిన అకాల వర్షలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కోస్లి గ్రామంలో రాళ్లతో కూడిన అకాల వర్షం కురవడంతో ధాన్యం రాలిపోయి నేలపాలు అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తుఫాను ప్రభావంతో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో చేతికొచ్చిన వరి ధాన్యం నీటి పాలు కాకుండా ఉండాలంటే అధికారులు ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు. పగలు ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరుకొని మండిపోతు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే సాయంత్రం సమయానికి వరుణుడు కాస్త చల్లబరుస్తు ఉపశమనం కలిగిస్తున్నాడు.

# ఎల్లారెడ్డి బిఎస్పి అసెంబ్లీ కార్యదర్శిగా బాలమల్లు

**సూర్యలింగంపేట్**



ఎల్లారెడ్డి బిఎస్పి అసెంబ్లీ కార్యదర్శిగా లింగంపేట్ మండలానికి చెందిన బాలమల్లును నియామించినట్లు బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు మాలోత్ హరిలాల్ నాయక్ తెలిపారు.గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన బాలమల్లును ఏక గ్రీవముగా ఎన్నుకోడం జరిగిందన్నారు.ఎల్లారెడ్డి అసెంబ్లీ కార్యదర్శి ఎన్నికైన బాలమల్లు మాట్లాడుతూ నాపై నమ్మకం పెట్టుకొని ఎల్లారెడ్డి అసెంబ్లీ కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్,జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్,జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# ఘనంగా ప్రారంభమైన పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని వనదుర్గ పెద్దమ్మ ఆలయ 25వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వార్షికోత్సవాలలో భాగంగా రెండో రోజు గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం



అమ్మవారిని పట్టణంలో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లారు. కాగా ఉత్సవాలలో భాగంగా నేడు శుక్రవారం కళ్యాణ మహోత్సవం జరగ నుంది.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ మండల అధ్యక్షుడు బండి రాములు, జిల్లా అధ్యక్షుడు గజ్జల బిక్షపతి, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు, ఆలయ కమిటీ సభ్యులు ఉప్పరి సాయిలు, పశువుల రమేష్, రవీందర్, ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com



# తహసిల్దార్ కార్యాలయం ముందు అర్ధ నగ్నంగా యువకుడి నిరసన

## - అధికారులు న్యాయం చేయాలని యువకుడి డిమాండ్

**సూర్య , నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామానికి చెందిన చౌదరి శ్రీనివాస్ రావు అనే వ్యక్తి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు చొక్క విప్పి బైఠాయించి అర్ధనగ్నంగా నిరసన తెలిపాడు. చౌదరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన తండ్రి నర్సింగ్ రావు పేరు పై పోచారం గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్ 287 లో రెండు ఎకరాల పట్టా భూమి ఉండగా వారసత్వంగా తనకు రావాల్సిన భూమిని తన అన్న చౌదరి బాపురావు తనకు తెలియకుండా అక్రమంగా పట్టా చేయించుకున్నాడని ఆరోపించాడు, తాను బ్రతుకుతెరువు నిమిత్తం హైదరాబాద్ వెళ్లి జీవిస్తున్నానని, కాగా తన అన్న తనకు తెలియకుండానే అక్రమంగా పట్టా చేసుకున్నాడని, ఈ భూమి విషయం గురించి తాసిల్దార్



కార్యాలయ అధికారులు విచారణ జరిపించి తనకు రావలసిన భూమిని ఇప్పించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జనవరి 6వ తేదీన వినతి పత్రం సమర్పించానని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం అధికారులకు వినతి పత్రం అందజేసి 3 నెలలు గడుస్తున్నా తనకు రావలసిన భూమి పై ఇప్పటివరకు ఎలాంటి విచారణ చేపట్టకుండా, తాసిల్దార్ కార్యాలయం అధికారులు నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారని, ఈ విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా వినతి పత్రం అందజేసినట్టు తెలిపారడు. తన అన్న అక్రమంగా పట్టా చేసుకున్న భూమిని విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించడంలో తాసిల్దార్ కార్యాలయం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తన సమస్యను పరిష్కరించాలని శ్రీనివాస రావు కోరారు.తహసిల్దార్ కార్యాలయం ముందు యువకుడి నిరసన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని యువకుడికి నచ్చజెప్పి నిరసనను విరమింపజేశారు. ఈ విషయమై స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రావును విలేకరులు వివరణ కోరగా శ్రీనివాస్ రావు ది అన్నదమ్ముల కుటుంబ వ్యవహారం అని, సివిల్ కోర్టులో సమస్యను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ తెలిపారు.

## నూతన విద్యాధికారి రాజులు ను శాలువాతో సన్మానించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ సిబ్బంది

**సూర్య ఎల్లారెడ్డి**



పదవి విరమణ పొందిన వెంకటేశం స్థానంలో నూతన విద్యాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన రాజులు ను గురువారం, ఎల్లారెడ్డి మండల మధ్యాహ్నం భోజన ఏజెన్సీ కార్మికులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు కుసుల కంటి సాయిలు సోఫియా సంగీత అంబవ మంజు, రమేష్ , బట్టు బాలమణి ఇంద్ర తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సూర్య,లింగంపేట్**



కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం లింగంపేట్ మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో ఐకేపీ నుండి ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల,రేషన్ కార్డు సర్వేను పరిశీలించారు.రేషన్ కార్డ్ యాప్ లో ఉన్న టెక్నికల్ సమస్యలు స్థానిక పంచాయతీ కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు.సర్వేను వేగవంతం చేయాలని వారికి సూచించారు.గ్రామ రైతు అశోక్ వ్యవసాయ పొలంలో ఉపాధి హామీ పథకం క్రింద చేపడుతున్న ఫిష్ పాండ్ తవ్వకమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం లింగంపేట్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఉన్న నాగన్న మెట్ల బావిని సందర్శించి పూడిక తీతను స్పీడ్ అప్ చేయాలని అధికారులకు ఆదేశించారు.వీరి వెంట డిఆర్డిఓ పిడి సురేందర్, ఆర్డీవో ప్రభాకర్, ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మలహరి,ఏపీఓ చామంతుల శ్రీనివాస్, ఏపిఎం, నరేందర్,స్థానిక పంచాయతీ కార్యదర్శి, సుబ్బారావు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు తదితరులు ఉన్నారు.

## హాజీపూర్ తండాలో ఎన్ఎస్ఎస్ క్యాంపు

## నాలుగవ రోజు పిఓ కు శాలువాతో సన్మానం

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండలంలోని ఎన్ఎస్ఎస్ క్యాంపు గురువారం నాటికి నాలుగో రోజుకు చేరినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ తెలిపారు ఎన్ఎస్ఎస్ క్యాంపు లో భాగంగా హాజీపూర్ తండా లో గల ప్రాథమిక పాఠశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ కి ఇంగ్లీష్ భాష అండ్ కంప్యూటర్ సైన్స్ యొక్క ఉపయోగాలను కళాశాల లెక్చరర్స్ తో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు.అనంతరం ఎన్ ఎస్ స్ పి ఓ , ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ మేడంకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ స్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్, కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ సంగీత , కంప్యూటర్ లెక్చరర్ అయిన స్వప్న , తో పాటు ఎన్ ఎస్ ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని 15 మంది లబ్ధిదా రులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ ఎవరైనా ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతే ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలల సుదర్శన్, లబ్ధిదారులు పాల్గొన్నారు

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**సూర్య- బిక్కనూర్**



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు 500 బోనస్ చెల్లిస్తుందని, దేశంలో ఏ రాష్ట్రం చేయని అభివృద్ధి పనులు రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, వైస్ చైర్మన్ స్వామి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందే దయాకర్ రెడ్డి,బాల్యాల సుదర్శన్, నర్సింహారెడ్డి, గాల్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి, వ్యవసాయ అధికారిని శోభ, సొసైటీ సీఈవో నరసింహులు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## వాతావరణ మార్పులతో రైతన్న ఆందోళన

**సూర్య వేల్పూర్**

మండలంలోని వాతావరణ మార్పుల వల్ల రైతన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈదురు గాలులు పెట్టడం వల్ల నువ్వు పంట ధ్వంసమయ్యే అవకాశం ఉందని అలాగే అకాల వర్షాలు కురవడం వల్ల వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని దీనివల్ల ఆర్థిక కంగా నష్టపోతామని బెంబేలెత్తుతున్నారు. రెండు రోజులపాటు ఈదురు గాలులతో వర్షాలు ఉన్నందున పండిన పంట నేలపాలయ్యే అవకాశం ఉందని భయపడు తున్నారు. రైతులు ట ర్పాలిన్ కవర్స్ ని పడిన పంటపై తడవకుండా కప్పు కోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

## సైడ్ ఎఫెక్ట్ లేకుండా హెూమియో పతి చికిత్స

**సూర్య - మోపాల్**

అన్ని రుగ్మతలలు హెూమియో పతిలో మందులుంటాయని ఆయూ ష్ జిల్లా ఇంచార్జ్ జె. గంగదాస్ పేర్కొన్నారు. సైడ్ ఎఫెక్ట్ లేకండా చికిత్స హెూమి యోపతి లోనే సాధ్యమని తెలిపారు. ప్రపంచ హెూమియోపతి దినోత్సవం సందర్బంగా జిల్లా జనరల్ ఆస్పత్రి లోని 4వ అంతస్తులో హెూమియో పితామహుడు శామ్యూల్ చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం గంగదాస్ మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగాలకు సైతం సులభమైన చికిత్స విధానాలు హెూమియోపతిలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం వందన, వైద్యులు తిరుపతి, ఫార్మసి స్టులు న్యావనంది పురుషోత్తం, ఉమప్రసాద్, నీరజ, బిక్షపతి, రమేష్, జిల్లా ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### - పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్

**సూర్య నిజాంసాగర్**

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండ లం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ లు అన్నారు. గురువారం మండలంలోని మాగి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభి యాన్ లో భాగంగా గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేశారు. ఈ యాత్రలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. గ్రామం లోని ప్రధాన వీధుల గుండా జై భీమ్ జై సంవిధాన్ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్, బాల్ సాయిలు, ప్రజా పండరి, మేంగారం శ్రీనివాస్, జగన్, గంగారం, జగన్, శేఖర్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### -అదనపు కలెక్టర్ చందర్ నాయక్

**సూర్య,లింగంపేట్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో వేగం పెంచాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కు సూచించారు. ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని ఎల్లా రం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసి మార్కౌట్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరతి గతిన పూర్తి చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం లక్ష రూపాయలు అందజేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు ఆర్థికంగా వెనుకబడిన వారికి ఐకెపి మహిళా సంఘాల నుండి లక్ష రూపాయల లోన్ సౌకర్యం కల్పించబడుతుందన్నా రు.వాటితో మిగతావారు ఇండ్లను ప్రారంభించు కోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్లాను ప్రకారంగానే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవాలని అంతకంటే ఎక్కువ నిర్మాణం చేయవద్దన్నారు. అనంతరం అతనిని ఎంపీడీ వో,ఎంపిఓ లు శాలువ కప్పి సన్మానించా రు.వీరి వెంట ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మలహరి,గ్రామ ప్రత్యేక అధికారి రజనీ కాంత్, గ్రిడ్ విష్ణు, పంచా యతీ కార్యదర్శి యూసుబ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉన్నారు.

## గావంచలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం విజయవంతం చేయండి

**- బిజెపి కార్యకర్తలకు పిలుపు**

**- బిజెపి నాయకులు ప్రబారి గడ్డం శ్రీనివాస్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా ముఖ్య నాయకుల సమా వేశం గురువారం రోజున నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా గావ్ చలో – బస్తీ చలో అభియాన్ జిల్లా ప్రభారి గడ్డం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరు కావటం జరిగింది.ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 11, 12, 13 తేదీలలో గావ్ చలో – బస్తీ చలో అభియాన్ లో భాగంగా అన్ని గ్రామాలలో, పట్టణంలోని అన్ని వార్డుల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ సిద్ధాంతాలను, సాధించిన విజయాలను, భవిష్యత్తు లక్ష్యాలను పార్టీ కార్యకర్తలకు వివరించి, తెలంగాణలో రాబోయే రోజుల్లో అధికారం దిశగా పోవడానికి కార్యకర్తల పని గురించి వివరిం చాలని అన్నారు. అదే విధంగా ఏప్రిల్ 14 న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ BR అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలో సామాజిక సమరసత దివాస్ నిర్వహించి వారి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సట్లపల్లి రాజన్న అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా వైద్య సహాయం కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహా య నిధి నుండి 1,25,000 ఎల్ఓసి ని అందించడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు